http://www.agnidharanews.com

# అగ్నిధార

సిద్ధాంతాల నిప్పు కణిక

మంగళవారం 1 ఏప్రిల్ 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## ఆ 400 ఎకరాల భూమి

# ప్రభుత్వానిదే

- ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూమి లేదు.
- ఆ భూమి యజమాని తానేనని న్యాయస్థానం ద్వారా తెలంగాణ ప్రభుత్వం నిరూపించుకుంది.
- ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయపోరాటం ద్వారా ప్రభుత్వం దక్కించుకుంది.
- వేలం... అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవు..
- అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు (లేక్) లేదు....

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్యం తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థకు ఈ భూమిని - మిగతా3లో

## వారిని

# ఇబ్బంది పెట్టొద్దు



- సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- హెచ్‌సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిన హెచ్‌సీఏ, సన్ రైజర్స్ వివాదం
- హెచ్‌సీఏపై వస్తోన్న ఆరోపణల మీద విచారణ జరపాలని సీఎం ఆదేశాలు

హైదరాబాద్

సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వివాదం జరుగుతోంది. అయితే ఈ విషయంలో హెచ్‌సీఏపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై వివరాలు సేకరించారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ముఖ్యమంత్రితో చర్చించింది. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో బెదిరించిన అంశంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వైరం నెలకొన్న విషయం తెలిసిందే. ఫ్రీ పాసుల కోసం తమను హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్‌ఆర్‌హెచ్ - మిగతా3లో



## ప్రాణత్యాగానికైనా

# సిద్ధమే

- ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ
- అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- అలాంటి వారి ఉచ్చులో పడవద్దు
- బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుంది
- రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరు
- అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధం

# బీజేపీ టార్గెట్ ఫిక్స్



- స్థానిక ఎన్నికలపై ఫోకస్..
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరు
- రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు
- ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారు
- బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలి
- అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు
- ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోంది

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు. సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము గెలిచామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేసినా రెండు సీట్లు తాము గెలిచామని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోటీ చేయలేదని.. కాంగ్రెస్ ఎన్నికల ముందే చేతులు ఎత్తేసిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఓటేసిన ప్రజలకు - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

- వరంగల్ అగ్ర నేత రేణుక మృతి
- వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది.
- దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు
- ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్

# ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం చేసుకున్నాం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- ‘ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం
- తొలి విడతగా రూ. 45 కోట్ల విలువైన 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిస్తున్నాం
- ఇతర దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయి.
- మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని సివిల్ సప్లయి ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం



కాకినాడ/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతులకు సంబంధించి ఫిలిప్పీన్స్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సోమవారం కాకినాడ పోర్ట్ నుంచి ఉత్తమ్ మాట్లాడారు. తొలి విడతలో ఫిలిప్పీన్స్ కు సరఫరా చేసే బియ్యం షిప్ కు జెండా ఊపి ప్రారంభించారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ‘ఫిలిప్పీన్స్ కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.తొలి విడతగా - మిగతా3లో

# 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?



- ‘హెచ్‌సీయూ ఘటన వీడియోలు చూసి తెలంగాణ సమాజం బాధ పడుతుంది.
- దొంగతనంగా రాత్రికి రాత్రికి చెట్లు కొట్టేశారు.
- వర్సిటీలో భూములు అమ్మితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదు
- గజం తావు కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తోంది.
- ఏబీవీపీ కార్యకర్తను పోలీస్ స్టేషన్ లోపల వేసి కొట్టారు
- బీఆర్ఎస్ కంటే ఎక్కువ అరాచకం కాంగ్రెస్ చేస్తోంది
- విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్

తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాలనలోనే అరాచకత్వం ఎక్కువైందని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. హెచ్‌సీయూలో విద్యార్థులను కొట్టడం ఎంత వరకు కరెక్ట్?. అమ్మాయిలను మెడలు పట్టుకుని లాక్కెళ్లడం దారుణం. వర్సిటీలో 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల అరెస్ట్, అక్కడ ఉద్రిక్తతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ - మిగతా3లో

# 2029లోనూ మోదీనే ప్రధాని

- “మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు
- మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం.
- మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదు
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్



# ఇక ఏడాదికి రెండు సార్లు పరీక్షలు



**న్యూఢిల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్-సీబీఎస్‌ఈ విద్యార్థులకు షాకిచ్చేలా నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి 10 నుంచి ఇంటర్ వరకు కొత్త సిలబస్‌ను విడుదల చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు మారిన పాఠాలను బోర్డు అకాడమిక్ వెబ్ సైట్‌లో చూడవచ్చు. అయితే 10వ తరగతి విద్యార్థులకు ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సీబీఎస్‌ఈ కొత్త సిలబస్‌ను ముద్రించినట్టు తెలిపింది. ఇకపై పదో తరగతి పరీక్షలు ఏడాదికి రెండుసార్లు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి ఒకసారి, ఏప్రిల్‌లో మరోసారి విద్యార్థులు పరీక్షలు రాసే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. 2026 ఫిబ్రవరి 17న బోర్డు ఎగ్జామ్స్ రాయాల్సి ఉంటుందని తెలిపింది. పదో తరగతి పరీక్షలో 80 మార్కులకు ఉంటుంది. మిగిలిన 20 మార్కులు అంతర్గత మదింపుకు ఆధారంగా కేటాయిస్తారు. ప్రతి పరీక్షలో కనీసం 33 మార్కులు విద్యార్థులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఒకప్పుడు మార్కులు ఇచ్చేవారు. దానికి అనుగుణంగా 9 పాయింట్ల గ్రేడ్ విధానాన్ని అమలు చేయనుంది. ఇంటర్‌లో 9 పాయింట్ల గ్రేడ్ విధానం అమలుకానుంది. ఇంటర్ విద్యార్థులకు మాత్రం ఏడాదికి ఒక్కసారి పరీక్షలు రాయనున్నారు. సీబీఎస్‌ఈ ఇంటర్ సెకండ్ ఇయర్ బోర్డు పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది. దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు హాజరవుతారని బోర్డు ఓ అంచనా వేసింది. 9 నుంచి ఇంటర్ వరకు అకాడమిక్ కంటెంట్, పరీక్షల సిలబస్, అభ్యసన ఫలితాలు, సిఫార్సు చేసిన బోధనా పద్ధతులు, పాఠ్య ప్రణాళిక సమగ్ర మార్గదర్శకాలను అందిస్తుందని డైరెక్టర్ వెల్లడించారు. భాషా సబ్జెక్టులపై స్పష్టత ఇచ్చింది సీబీఎస్‌ఈ. టెన్త్‌లో ఇంగ్లీష్ లేదా హిందీ భాషలను ఎంచుకోవాలని స్పష్టం చేసింది. తొమ్మిది లేదా 10వ తరగతిలో ఈ రెండు భాషల్లో ఒక దాన్ని విద్యార్థులు ఎంచుకోవాలి. ఈ మార్పులు విద్యార్థులు తమ ఆలోచనా సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఆవిష్కరణాత్మకంగా, సృజనాత్మకంగా, సాంకేతికంగా కూడా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందన్నది బోర్డు మాట. ఇంటర్ ఫస్టియర్ పరీక్ష తర్వాత బోర్డు ఉత్తీర్ణత పత్రాలను జారీ చేయదు. విద్యార్థులు రెండో పరీక్షకు హాజరు కాకపోతే 11వ తరగతి ప్రవేశానికి డిజిలాకర్ ద్వారా అందించిన పని తీరు వివరాలు ఉపయోగించుకోవాలి. రెండో పరీక్ష ఫలితం వచ్చిన తర్వాతే ఉత్తీర్ణత సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో విజయం సాధించిన వారిని 12వ తరగతిలో చేర్చుకోవచ్చు. కాకపోతే సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాల ఆధారంగా వారి ప్రవేశాలను ఖరారు చేస్తామన్నారు. బోర్డు పరీక్షల కోసం పాఠశాలలు అభ్యర్థుల జాబితాలను సమర్పించినప్పుడు పరీక్ష ఫీజును అప్పుడు డిసైడ్ చేస్తామన్నారు. నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్- 2023లోని సిఫార్సుల ప్రకారం విభిన్న అభ్యసన అవసరాలను తీర్చడానికి సరళమైన బోధనా పద్ధతులను అమలు చేయాలని పాఠశాలలకు సీబీఎస్‌ఈ సూచించింది. అభ్యసనను మరింత ఆకర్షణీయంగా- అర్థవంతంగా చేయడానికి పాఠశాలలు ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, విచారణ-ఆధారిత విధానాలు, సాంకేతిక ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రస్తావించింది.

# ఏప్రిల్ 1 నుంచి మద్యం షాపులు బంద్




**భోపాల్ :** నవరాత్రులు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మైహార్ పట్టణంలో మాంసం, మద్యం విక్రయాలు తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను అతిక్రమిస్తే.. షాపుల లైసెన్స్ రద్దు చేస్తామని మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా హెచ్చరించింది. వసంత నవరాత్రులు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో అమ్మ వారి శక్తి పీఠాల్లో ఒకటి.. మైహార్. ఈ నవరాత్రులను ఈ పట్టణంలో తొమ్మిది రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తారు. పట్టణ వాసులు సైతం భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారు. ఈ నేపథ్యంలో ఈ శక్తిపీఠాన్ని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది మైహార్ పట్టణానికి తరలి వస్తారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే రాష్ట్రంలోని భోపాల్, ఇండోర్‌లలో సైతం మాంసం షాపులను మూసి వేయనున్నారు. ఇక ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మైహార్‌తో సహా 17 పట్టణాల్లో మద్యం దుకాణాలను శాశ్వతంగా మూసి వేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా అమ్మవారి నవరాత్రులు నాలుగు సార్లు జరుపుకుంటారు. కానీ చాలా మందికి ఆశ్వయుజ మాసంలో వచ్చే శరన్నవరాత్రులు మాత్రమే తెలుసు. అంటే దసరా పండగ వేళ జరిగే నవరాత్రి వేడుకలు మాత్రమే తెలుసు. అయితే శరన్నవరాత్రులకు ఎంత ప్రాధాన్యత ఉందో.. చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జరుపుకొనే వసంత నవరాత్రలకు అంతే ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో ఉగాది నాటి నుంచి వసంత నవరాత్రులు ప్రారంభమైనాయి. దీంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

## ఎవరీ నిధి తివారీ? ఏకంగా ప్రధాని మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా

# యువ ఐఎఫ్ఎస్ అధికారిణి!



ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ) ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర క్యాబినేట్ నియమకాల కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. 2014 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ అధికారిణి జనవరి 6, 2023 నుంచి ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. అంతకుముందు 2022లో పీఎంవోలో అండర్ సెక్రటరీగా చేరారు. గతంలో ఆమె విదేశాంగ మంత్రిత్వ శాఖలో అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో పనిచేశారు. ఈ నేపథ్యంలోనే ఆమె మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా నియామకం జరిగింది. ఇక తివారీ పీఎంవోలో మూడు సంవత్సరాలకు పైగా పనిచేశారు. 2013లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి ముందు, ఆమె వారణాసిలో అసిస్టెంట్ కమిషనర్ (వాణిజ్య పన్ను విభాగంలో)గా పనిచేశారు. ఆ తర్వాత ఆమె ఉద్యోగంతో పాటు 2014 సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమై.. 96వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం నిధి ఈ పీఎంవోలో ప్రధానమంత్రి కార్యాలయం-పీఎంలో డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదిలా ఉండగా, పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ మంత్రిత్వశాఖలోనూ పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో ఉద్యోగం చేశారు. భారత్‌కు అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంలో నిధి తివారీకి ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలకపాత్ర పోషించే స్థాయికి చేరుకున్నారనేది అధికారిక వర్గాల సమాచారం. కాగా, ప్రధానమంత్రికి ఇప్పటివరకు ఇద్దరు ప్రైవేట్ కార్యదర్శులు ఉండగా..ఒకరు వివేక్ కుమార్ మరొకరు హార్దిక్ సతీశ్చంద్ర షా..ఇప్పుడు మూడో ప్రైవేట్ సెక్రటరీగా నిధి అగర్వాల్ నియామకం అయ్యారు.

## ప్రాణత్యాగానికైనా సిద్ధమే

**కోల్‌కతా:** బెంగాల్‌లో అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి వారి ఉచ్చులో పడవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పిలుపునిచ్చారు. బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని, అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని అన్నారు. బీజేపీ 'విభజన రాజకీయాలు' చేస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో సోమవారంనాడు జరిగిన ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ పాల్గొన్నారు. **బీజేపీపై మండిపాటు**బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, వారికి మైనారిటీలతో సమస్య ఏదైనా ఉంటే అందుకోసం దేశ రాజ్యాంగాన్ని మారుస్తారా? అని ప్రశ్నించారు. మీరు హిందువా అని ఎవరైనా ప్రశ్నిస్తే, తాను హిందువునని, ముస్లింనని, సిక్కునని, ఇండియన్‌నని చెబుతానని, ఎవరేమి చేస్తారని నిలదీశారు. విభజించి పాలించాలని బీజేపీ చూస్తోందని, అలా తాము జరగనీయమని చెప్పారు. "మేము లౌకికవాదులం. ఒకవైపు నవరాత్రులు జరుగుతున్నాయి. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ఎలాంటి అరాచకాన్ని వ్యాప్తి చేయరాదని కోరుకుంటున్నాం. సామాన్యులు అరాచకాన్ని వ్యాప్తి చేయరు. రాజకీయ పార్టీలు అలాంటి చర్యలకు పాల్పడతాయి. ఇది సిగ్గుచేటు. ఇంతకు ముందు వామపక్షాలు సెక్యులరిజం గురించి స్టేట్‌మెంట్లు ఇచ్చేవి. ఇప్పుడు వామపక్షాలు, బీజేపీ చేతులు

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్..



**రాయ్‌పూర్ :** మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్‌ఛార్జ్ మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక మరణించారు. దంతెవాడ- బీజాపూర్ బోర్డర్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే నిఘా వర్గాల సమాచారంతో జవాన్లు దండకారణ్యంలో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 9గంటల సమయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ- బీజాపూర్ బోర్డర్ తుపాకుల మోతతో దద్దరిల్లింది. దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య సోమవారం భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక అలియాస్ చైతే అలియాస్ సరస్వతి మరణించినట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ అధికారికంగా ప్రకటించారు. రేణుక తెలంగాణలోని వరంగల్ జిల్లా జనగామ నివాసి. ఆమె తలపై రూ.25లక్షల రివార్డ్ ఉన్నట్లు చెప్పారు. కాల్పుల అనంతరం, ఆటోమెటిక్ ఐఎన్‌ఎస్ఏఎస్ రైఫిల్‌తో పాటు మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

కాగా, ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు 135మంది మావోయిస్టులు మృతి చెందగా.. గతేడాది 219మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.

బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆంధ్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్‌జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా ఛోటెబేథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.

మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది.

## 2029లోనూ మోదీనే ప్రధాని




**ముంబై:** దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇంకా చాలా ఏళ్ల నాయకత్వం వహిస్తారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదని, 2029లోనూ మోదీని ప్రధానమంత్రిగా మనం చూస్తామని చెప్పారు. మోదీ సెప్టెంబర్‌లో రిటైర్‌మెంట్ కావాలనే ఆలోచనతో నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి మోహన్ భగవత్‌ను కలిసారని శివసేన (యూబీటీ)నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలను ఫడ్నవిస్ కొట్టివేశారు. మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు వస్తారంటూ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలపై ఫడ్నవిస్ స్పందిస్తూ... "మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు. మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం. అది మొఘలుల సంస్కృతి. దానిపై (మోదీ వారసత్వంపై) చర్చించేందుకు ఇంకా సమయం రాలేదు" అని అన్నారు.

**భయ్యాజీ జోషి ఏం చేప్పారంటే?**

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను మోదీ కలుసుకోవడం, మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు ప్రధాని కానున్నారనే ఊహాగానాలపై ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత సురేష్ భయ్యాజీ జోషి స్పందించారు. అలాంటి సమాచారం ఏదీ తనవద్ద లేదని, అలాంటి సంభాషణలు జరిగినట్టు కూడా తనకు తెలియదని చెప్పారు. కోవిడ్ సమయంలో మోదీ అందించిన సేవలు, సంఘ్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ జయంతికి స్వయంసేవక్‌గా ఆయన హాజరుకావడం చాలా చక్కగా ఉందని ప్రశంసించారు.

## 'అప్పుడు నీకు మామూలు "వెల్‌కమ్" ఉండదు'



ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి శివసేన ఆగ్రహానికి గురైన స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు మద్రాసు హైకోర్టు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ తీర్పుపై కునాల్ కమ్రా షోలు చేసే స్టూడియో కూల్చివేసిన ఘటనలో అరెస్టై బెయిల్ పై విడుదలైన శివసేన పార్టీ యువసేన జనరల్ సెక్రటరీ నేత రాహుల్ కనాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కునాల్ కమ్రా బెయిల్ పై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామంటూనే.. కునాల్ కమ్రా మహారాష్ట్రకు వచ్చినప్పుడు గ్రాండ్ వెల్ కమ్ చెప్పేందుకు శివసేన సిద్ధంగా ఉందంటూ ప్రతీకార చర్య వ్యాఖ్యలు చేశారు. జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐతో మాట్లాడిన రాహుల్ కనాల్.. ' కునాల్ కమ్రాకు కోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ తీర్పుతో కునాల్ కు ఊరట లభించింది. ఇది కేవల ఏప్రిల్ 7 వరకు మాత్రమే. ఆ తర్వాత కునాల్ చట్టపరమైన సమస్యలు తప్పవు. ఈ క్రమంలో ముంబైకి రాక తప్పదు. అప్పుడు నేను కునాల్ గ్రాండ్ వెల్ కమ్ ఏర్పాటు చేస్తా.. అది కూడా శివ సేన స్టైల్ లోనే ఉంటుంది. ప్రస్తుతం తమిళనాడులో ఉన్న కునాల్ కు అక్కడ ఎవరు రక్షణ కల్పిస్తున్నారన్నది అనవసరం. షిండే పై చేసిన వ్యాఖ్యలకు గాను ముంబైకు కునాల్ తప్పకుండా రావాల్సి ఉంటుంది. అప్పుడు అతని మామూలు ' వెల్ కమ్' ఉండదు' అంటూ కామెంట్స్ చేశారు. అంతకుముందు తాను విచారణకు హాజరుకావడానికి కొంత సమయం కావాలని ముంబై పోలీసుల్ని కునాల్ కమ్రా కోరగా దాన్ని వారు నిరాకరించారు. అయితే తనకు ప్రాణ హాని ఉందంటూ మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు కునాల్ కమ్రా. ఈ కేసులో కునాల్ కమ్రాకు గత శుక్రవారం మధ్యంతర ముందస్తు బెయిల్ ఇచ్చింది హైకోర్టు. ముంబైలోని హాబిటాట్ స్టూడియో(ల జరిగిన ఈవెంట్‌లో కునాల్ కమ్రా ఓ షో చేస్తూ ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా వర్ణించడంతో షిండే శివసేన యువ విభాగం భగ్గుమంది. కునాల్‌కు ఫోన్లు చేసి బెదిరింపులకు దిగింది. అదే

# బీజేపీ టార్గెట్ ఫిక్స్

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు. సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము గెలిచామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు



చేసినా రెండు సీట్లు తాము గెలిచామని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోటీ చేయలేదని.. కాంగ్రెస్ ఎన్నికల ముందే చేతులు ఎత్తేసిందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేయాలని .. పోరాటాలకు సిద్ధం కావాలని బీజేపీ కేడర్‌కు పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు. పోరాటాల ద్వారా పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసుకోవాలని చెప్పారు. అంబేడ్కర్ జయంతి సమయం లోపుల కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

వందశాతం బూత్, మండల కమిటీలు పూర్తి చేసుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. రైతు, విద్యుత్ కోతలు, నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని చెప్పారు. యువమోర్చా, మహిళా సమస్యలపై మహిళా మోర్చా పోరాటాలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలనే నినాదంతో ముందుకు పోవాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే...

-మొదటిపేజీ తరువాయి

కేటాయించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుంది. ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేలింది..

ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు (లేక్) లేదు.

కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను (%=శీఎెం టశీతీఎ్ఱశీఅ%) దెబ్బతీయదు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.

ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల (రియల్ ఎస్టేట్) ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు...

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25 లోని 400 ఎకరాల భూమికి సంబంధించి కొన్ని మీడియా సంస్థల్లో వచ్చిన తప్పుదోవ పట్టించే కథనాలు తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీ ఐఐసీ) దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఆ భూమికి సంబంధించిన వాస్తవాలు ప్రజల ముందుంచుతున్నాం...

ఆ భూమికి సంబంధించిన చట్టపరమైన అంశాలు...

1. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వేనంబర్ 25లోని 400 ఎకరాల భూమిని 2004, జనవరి 13వ తేదీన నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధికి ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు మెమో నంబర్ 39612/ ాంంఅ/ఏ (2) 2003 ప్రకారం కేటాయించింది. 2. ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ తన ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006, నవంబరు 21న నాటి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం: 111080/ ా 1/2003 ప్రకారం ఆ కేటాయింపును రద్దు చేసి ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు దానిని కేటాయించింది. 3. ఈ భూమి కేటాయింపులపై ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ గౌరవ హైకోర్టులో 2006లో రిట్ పిటిషన్ నంబర్ 24781/2006 దాఖలు చేసింది. ఈ న్యాయపోరాటం సుదీర్ఘ కాలం కొనసాగింది. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో (రిట్ పిటిషన్ నంబర్ 24781/2006) గౌరవ హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా 2024, మార్చి 7వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది.

4. గౌరవ హైకోర్టు తీర్పును ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ గౌరవ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (సీ) నంబర్ 9265/2024 ద్వారా సవాల్ చేసింది. ఈ పిటిషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడింది. 2024, మే 3వ తేదీన గౌరవ సుప్రీంకోర్టు ఐఎంజీ అకడమీస్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కింది.




5. టీజీఐఐసీ విజ్ఞప్తి మేరకు.. శేరిలింగంపల్లి మండలం డిప్యూటీ కలెక్టర్ మరియు తహశీల్దార్ రెవెన్యూ రికార్డుల ప్రకారం కంచెగచ్చిబౌలి సర్వే నెంబర్ 25లోని 400 ఎకరాలు కంచ అస్తబల్ పోరంబోకు సర్కారీ (అంటే... ప్రభుత్వ భూమి అని) అని నిర్ధారించారు. ఆక్రమణలకు గురికాకుండా తర్వాత అభివృద్ధి పనులకుగానూ ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని వారు సూచించారు.

6. 2022, సెప్టెంబరు 14న జారీ చేసిన జీవో ఎం.ఎస్.నంబర్ 571, రెవెన్యూ (అస్సైన్-1) డిపార్ట్ మెంట్ ప్రకారం భూ కేటాయింపులకు సంబంధించిన కొత్త విధానం ఆధారంగా కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కొలిచి హక్కులు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఐ అండ్ సీ విభాగం 2024, జూన్ 19న సూచించింది.

7. ఐటీ మరియు ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు తమకు ఆ 400 ఎకరాలు కేటాయించాలని టీజీఐఐసీ 2024, జూన్ 19న ప్రతిపాదనలు సమర్పించింది. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి హక్కులను టీజీ ఐఐసీకి బదలాయిస్తూ 2024, జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ఆ 400 ఎకరాల భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి 2024, జులై 1వ తేదీన టీజీ ఐఐసీకి అప్పగించారు.

8. ఈ విధంగా ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనంలో ఉంది. కొన్ని మీడియాల్లో తప్పుడుగా వస్తున్నట్లు అటవీ భూమిగా లేదని రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టమవుతోంది.

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అధికారులతో సమన్వయంతోనే హద్దుల గుర్తింపు...

1. తమకు కేటాయించిన 400 ఎకరాల భూమికి సంబంధించిన ఉమ్మడి హద్దుల గుర్తింపునకు తమ అధికారులకు సహకరించాలని కోరుతూ టీజీఐఐసీ సైబరాబాద్ జోనల్ మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌కు 2024, జులై 04వ తేదీన లేఖ రాశారు. టీజీఐఐసీ అధికారులు తమ బృందంతో పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌ను 2024, జులై 7వ తేదీన వ్యక్తిగతంగా కలిసి తమ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను ఆయనకు వివరించారు. సర్వే నిర్వహణ విషయంపై టీజీఐఐసీ జోనల్ మేనేజర్ 2024, జులై 18న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ మెయిల్ %తీవస్త్రఱర్‌తీఏబశీష్ట్రఎ.ఖఎ.అఅ% కు మెయిల్ చేశారు.

2. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ సమ్మతితోనే 2024, జులై 19న యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఇంజినీర్, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ సమక్షంలో సర్వే జరిగింది. అదే రోజు హద్దులు నిర్ధారించారు.

3. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల్లో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. కొన్ని మీడియాల్లో వీటి విషయంలో తప్పుడు వార్తలు వస్తున్నాయి.

రాళ్ల అమరిక, చెరువుల (లేక్స్) పరిరక్షణ...

1. అక్కడ చేసిన సర్వేను పరిశీలించిన టీజీఐఐసీ తాము చేసే లేఅవుట్‌లో మష్‌రూమ్ రాక్స్‌తో పాటు ఇతర రాళ్ల అమరిక (రాక్ ఫార్మేషన్)ను హరిత స్థలాలుగా (గ్రీన్ స్పేస్) పరిరక్షించాలని ప్రణాళిక సిద్ధం చేసింది. తర్వాత మాస్టర్‌ప్లాన్‌లో ఆ ప్రాంతంలో సుస్థిరాభివృద్ధికి సమగ్ర పర్యావరణ యాజమాన్య ప్రణాళిక (ఈఎంపీ) తయారు చేయాలని నిశ్చయించింది. 2. పైన పేర్కొన్న అంశాలను గమనిస్తే టీజీఐఐసీ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూములు ఆక్రమించలేదని, ఇప్పుడు ఉన్న జల వనరులు (లేక్స్), రాళ్ల అమరిక (రాక్ ఫార్మేషన్)ను దెబ్బతీయడం లేదని స్పష్టమవుతోంది. 3. ఆ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించుకునేందుకు 2025, ఫిబ్రవరి 28న టీజీఐఐసీ =ఫీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్) జారీ చేసింది.

4. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది

# హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం.. భయంతో జనం పరుగులు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఇటీవల పలు ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక వాడ ఉన్న ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సరైన రక్షణ చర్యలు పాటించకపోవడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సోమవారం నాచారం పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బీవైసీ ఫ్యాబ్రికేషన్స్ పరిశ్రమలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేస్తున్నారు. పొగలు దట్టంగా వ్యాపించడంతో అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. చట్టూ పక్కల ప్రాంతాల్లో పొగ వ్యాపించి



స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి

## ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం చేసుకున్నాం

-మొదటిపేజీ తరువాయి

రూ. 45 కోట్ల విలువైన 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిస్తున్నాం. ఇతర దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతుంది. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని సివిల్ సప్లయి ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం. గత ప్రభుత్వాలు ఇటువంటి ప్రయత్నాలు చేయలేదు. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు చర్చిస్తాం. తెలంగాణలో వరి రైతులకు మేలు జరిగేలా ఆఫ్రికా, సౌత్ ఈస్ట్ ఏసియాలో మార్కెట్ ఎక్స్ ప్లోరర్ చేస్తాం' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీజేపీ టార్గెట్ ఫిక్స్

-మొదటిపేజీ తరువాయి

వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేయాలని .. పోరాటాలకు సిద్ధం కావాలని బీజేపీ కేడర్‌కు పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు. పోరాటాల ద్వారా పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసుకోవాలని చెప్పారు. అంబేడ్కర్ జయంతి సమయం లోపుల కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. వందశాతం బూత్, మండల కమిటీలు పూర్తి చేసుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. రైతు, విద్యుత్ కోతలు, నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని చెప్పారు. యువమోర్చా, మహిళా సమస్యలపై మహిళా మోర్చా పోరాటాలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలనే నినాదంతో ముందుకు పోవాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వారిని ఇబ్బంది పెట్టొద్దు

-మొదటిపేజీ తరువాయి

యాజమాన్యం ఆరోపించింది. దీంతో హైదరాబాద్‌ను వీడి వెళ్లిపోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తెలిపింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధి లేఖ రాశారు. హెచ్‌సీయూ అధ్యక్షుడు జగన్మోహనరావు ఫ్రీ టికెట్స్ కోసం తమను వేధిస్తున్నారంటూ లేఖలో



ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం పేర్కొంది. ఇప్పటికే పదిశాతం టికెట్లు ఇస్తున్నామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం స్పష్టం చేసింది. టికెట్ల కోసం బెదిరిస్తూ మ్యాచ్‌కు ముందు.. కార్పొరేట్ బాక్స్‌లకు తాళం వేశారని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించింది. ఐపీఎల్ కోసం స్టేడియం అద్దె మొత్తం చెల్లిస్తున్నా.. (హెచ్‌సీఏ పెత్తనం చేయాలని చూస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అపెక్స్ కౌన్సిల్‌తో చర్చలకు ఏర్పాటు చేయాలని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం కోరింది. చర్చలు సఫలం కాకపోతే బీసీసీఐతో చర్చించి వేదికను మార్చుకుంటామని సన్‌రైజర్స్ హైదరాబాద్ తేల్చిచెప్పింది. ఉచిత టిక్కెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి బెదిరింపులు ఎదురువుతున్నాయని ఆరోపణలు వచ్చాయని, ఈ అంశంపై తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్ రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది. ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10 శాతం కాంప్లిమెంటరీ టిక్కెట్లను కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థ్యం కలిగిన ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్సు టిక్కెట్లు కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమేనని, కాబట్టి అదనంగా 20 టిక్కెట్లు కేటాయించాలని అడిగారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లింది. ఈ క్రమంలో హెచ్‌సీఏ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని ఆదేశించారు.

## 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?




-మొదటిపేజీ తరువాయి

స్పందించారు. తాజాగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. 'హెచ్‌సీయూ ఘటన వీడియోలు చూసి తెలంగాణ సమాజం బాధ పడుతుంది. దొంగతనంగా రాత్రికి రాత్రికి చెట్లు కొట్టేశారు. 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?. వర్సిటీలో భూములు అమ్మితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదు. గజం తావు కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తోంది. ఎబీవీపీ కార్యకర్తను పోలీస్ స్టేషన్ లోపల వేసి కొట్టారు. బీఆర్ఎస్ కంటే ఎక్కువ అరాచకం కాంగ్రెస్ చేస్తోంది. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యా కమిషన్ పదవులు తీసుకున్న అర్బన్ నక్సల్స్ ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు. భూముల వేలం ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. భూములు అమ్మి పాలించమంటే ఎవరైనా పాలించగలరు. రేషన్ బియ్యానికి ఏడాదికి పది వేల కోట్ల రూపాయలు కేంద్రం కేటాయిస్తుంది. కిలోకు 40 రూపాయలు ఇస్తున్నది మోదీ ప్రభుత్వం. కిలోకి పది రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి హంగామా చేస్తుంది. బీజేపీ కార్యకర్తలు రేషన్ షాపుల వద్ద ప్రజలకు అవగాహన కల్పించాలి. రేషన్ షాపుల వద్ద మోదీ ఫోటో పెట్టాలి.

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ఎంఐఎంకు మద్దతు చెబుతున్నారు. బీఆర్ఎస్‌కి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీలు ఉన్నా ఎందుకు పోటీ చేయడం లేదు?. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసే ఎంఐఎంను గెలిపించాలని చూస్తున్నారు. తెలంగాణ సమాజాన్ని ఎంఐఎంకు అప్పగించాలని చూస్తున్నారు. గ్రూప్-1 అభ్యర్థుల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోవాలి. మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అంటూ కామెంట్స్ చేశారు.

### ఈటల హెచ్చరిక

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్యలతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

## సంపాదకీయం

# రివర్స్ గేర్‌లో ఇండో-అమెరికా సంబంధాలు

మొదట విదేశాంగ కార్యదర్శిగా, ప్రస్తుతం విదేశాంగశాఖ మంత్రి గా ఉన్న ఎస్.జైశంకర్ సాయంతో భారత విదేశాంగ విధానాన్ని మార్చేందుకు ప్రధాని మోదీ జరిపిన తీవ్ర ప్రయత్నాలు విఫలమయ్యాయి. అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు మోదీ ట్రంప్‌తో వ్యక్తిగత స్నేహాన్ని పంచుకున్న భావన కలిగించారు. అయితే, 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' నినాదం ట్రంప్ విజయానికి దోహదపడలేకపోయింది. కానీ, 2025లో ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచినప్పటికీ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం రాలేదు. మోదీకి ఆహ్వానం తెప్పించేందుకు మంత్రి జైశంకర్‌ను అమెరికాకు పంపారు. అయినా, అనుకున్నట్టు జరుగకపోగా, మోదీ స్థానంలో జైశంకర్‌కే ఆహ్వానం అందింది. అంతేకాకుండా, ట్రంప్ తన ప్రసంగంలో భారత దిగుమతులపై మరింత టారిఫ్ విధించనున్నట్టు, గ్రీన్‌కార్డును శాశ్వత నివాస హక్కుగా పరిగణించబోమని స్పష్టంగా చెప్పేశారు. దీంతో ట్రంప్‌ను ప్రసన్నం చేసుకునేందుకు మోదీ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అమెరికా దిగుమతులపై సుంకాలు తగ్గించేందుకు, ముఖ్యంగా టెస్లా కార్లపై సుంకాలను భారీగా తగ్గించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం భారతీయ ఆటోమొబైల్ కంపెనీలైన మహీంద్రా, టాటా, మారుతి వంటివాటిపై ప్రభావం చూపనున్నది. మన దేశం అమెరికాతో వాణిజ్య మిగులును కలిగి ఉన్నది. కొత్త ఒప్పందాల కారణంగా అది కాస్తా లోటుగా మారొచ్చు. ట్రంప్‌ను శాంతింపజేసే ప్రయత్నంలో భాగంగా మోదీ అమెరికా పర్యటనకు ముందు ఆర్థికమంత్రి నిర్మల హార్లే డేవిడ్సన్ మోటార్ సైకిళ్లపై దిగుమతి సుంకాన్ని 50 శాతం, టెస్లా కార్లపై 85 శాతం తగ్గించారు. ఈ ఏడాది నుంచి భారత దేశానికి 'మిలటరీ సేల్స్' (రక్షణ ఉత్పత్తులు)ను అనేక బిలియన్ డాలర్లకు పెంచనున్నట్టు ట్రంప్ చెప్పారు. దీన్ని కూడా అశుభసూచకంగానే భావించాలి. ఈ ఒప్పందాల పర్యవసానాలు భారత ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అలాగే, ఎఫ్-16 విమానాల నిర్వహణ కోసం పాకిస్థాన్‌కు 397 మిలియన్ డాలర్లు కేటాయించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయం.. మోదీ దౌత్య సామర్థ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నది. భారత భద్రతకు ప్రమాదం కలిగించే పాకిస్థాన్‌కు సహాయం చేయాలనే అమెరికా నిర్ణయంపై నిరసన తెలియజేసే ధైర్యం కూడా మోదీకి లేకుండాపోయింది. ఏప్రిల్ 2 నుంచి పరస్పర టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి. ఇది భారత జీడీపీ వృద్ధి రేటును 0.5 శాతం నుంచి 0.6 శాతం వరకు దెబ్బతీయవచ్చు. అంతేకాకుండా, అమెరికా నుంచి ఎఫ్-35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తే, భారతదేశంలోని స్వదేశీ తయారీ తేజస్ ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉన్నది. రష్యా భారత్‌లోనే ఎస్‌యూ-57 యుద్ధ విమానాలను ఉత్పత్తి చేసేందుకు సిద్ధంగా ఉండగా.. మోదీ మాత్రం అమెరికా వైపు మొగ్గు చూపడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమనే చెప్పాలి. అమెరికా నుంచి మక్కజొన్న, సోయాబీన్ల దిగుమతులను పెంచేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటే, భారతీయ రైతులు తట్టుకోలేరు. దిగుమతి సుంకాలను తగ్గిస్తే, భారత వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటుంది. అమెరికా కాంగ్రెస్ ఉమ్మడి సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. 'భారతదేశం 100 శాతం దిగుమతి సుంకం విధిస్తున్నది. ఇది అన్యాయం. ఏప్రిల్ 2 నుంచి భారత్ మాకు ఎంత పన్ను వేస్తే, మేమూ అంతే పన్ను వేస్తాం' అని తీవ్రంగా హెచ్చరించారు. ట్రంప్ ముందు మోదీ పూర్తిగా తలొంచినట్టు కనిపించారు. దీంతో 'భారత్ ఫస్ట్', 'జాతీయ ప్రయోజనాలు ఫస్ట్' అనే నినాదాలు నిస్సారంగా మారిపోయాయి. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో 2005లో ఇండియా-అమెరికా డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్ అగ్రిమెంట్ కుదిరింది. దీనిద్వారా సీ-130 జే, సీ-17 గ్లోబ్ మాస్టర్ వంటి రక్షణ కొనుగోళ్లను భారత్ సాధించింది. అలాగే, 2008లో జరిగిన ఇండో-అమెరికా సివిల్ న్యూక్లియర్ ఒప్పందం అణుశక్తి రంగంలో భారత దేశానికి పెద్ద మైలురాయి అయింది. కానీ, మోదీ ప్రభుత్వం అమెరికా వాణిజ్య ఒత్తిళ్లకు లొంగిపోవడంతో, దేశ భద్రతా ప్రయోజనాలు, ఆర్థిక భవిష్యత్తు ప్రమాదంలో పడింది. మోదీ, ఆరెస్సెస్ థింక్ ట్యాంక్ కలిసి ప్రభుత్వానికి కొత్త వ్యూహాన్ని రూపొందించాల్సిన సమయం ఆసన్నమైంది. అర్థవంతమైన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్న విదేశాంగ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# శరీర ధర్మశాస్త్ర పితామహుడు



శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళుతుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు. మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబంధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 - జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకు డయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగు తున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించేవారు. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హరోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చు కొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొంద గలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసు కోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది. 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళు తుందని తెలుసు కున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయా కారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. 1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు - సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ - ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు. ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూచి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు. 1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.

# డిజిటల్ ప్రపంచం ప్రతిక్షణం ఫూల్స్ అవుతూనే ఉన్నాం !

"తాజా సమాచారం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు తాను ఇటీవల తీసుకున్న నిర్ణయాలన్నింటినీ వెనక్కి తీసుకున్నారనే వార్త ప్రపంచ మానవాళిని ఆనంద డోళికల్లో ముంచేస్తున్నది. అదే విధంగా ప్రపంచ ప్రజలు స్మార్ట్‌ఫోన్‌పై విరక్తి చెంది నేటి నుంచి వాడడం మానేశారనే వార్త కూడా సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది". ఈ వార్తలను మీరు నమ్మడం లేదు కదా ! మీరు నమ్మినట్లైతే మీరు పప్పులో కాలేయినట్లే, ఏప్రిల్ ఫూల్ అయినట్లే. నేటి డిజిటల్ మార్కెట్‌లో వినియోగదారుడు నిత్యం ఫూల్ అవుతూనే ఉన్నాడు. ఒకటి కొంటే వంద ఉచితం అంటూ ఊదరగొట్టడం, అందమైన అబద్ధాల ప్రకటనలతో మోసాలు చేయడం, మా రుద్రాక్షలు కొంటే మీకు అదృష్ట దేవత అంటువ్యాధి వలె సోకుతుందంటూ పలు విధాలుగా మనం వినియోగదారులుగా నిత్యం సత్యంగా ఫూల్ అవుతూనే ఉన్నాం. అనాదిగా ప్రపంచ దేశాలు 01 ఏప్రిల్ రోజున "ఏప్రిల్ ఫూల్స్ డే" లేదా "ఆల్ ఫూల్స్ డే" నిర్వహించుకోవడం చూస్తేనే ఉన్నాం. ఆత్మీయులను సరదాగా ఆట పట్టించడం, క్షణ కాలం పాటు అబద్ధాలతో సహచరులు లేదా బంధువులను ఆశ్చర్యచకితులను లేదా ఫూల్ చేయడం, లేని దానిని ఉన్నట్లు లేదా ఉన్న దానిని లేనట్లుగా భ్రమింపజేయడం, జోక్స్ వేసుకొని నవ్వుకోవడం, చిలిపిగా ఒకరినొకరు మోసం చేసుకోవడం, అబద్ధపై వార్తలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం లాంటి పలు ప్రవర్తనలతో ఏప్రిల్ ఫూల్ అంటూ సంతోషంగా గడపడం "ఆల్ ఫూల్స్ డే"కు మాత్రమే సొంతం. చారిత్రక నేపథ్యాలను తవ్వి చూస్తే ఏప్రిల్ ఫూల్స్ డే జననం 1582కు చెందుతుంది. ఫ్రాన్స్‌లో 01 ఏప్రిల్ రోజున ప్రారంభం అయ్యే జూలియన్ క్యాలెండర్ నుంచి 01 జనవరిన ప్రారంభమయ్యే గ్రిగోరియన్ క్యాలండర్‌కు మారిన సందర్భంలో ప్రజల కొంత అసౌకర్యానికి లోనుకావడం, ఈ మార్పును అర్థం చేసుకోలేదని వారిని ఏప్రిల్ ఫూల్‌గా గేలి చేయడం ఆచారంగా మారి, కాల క్రమంలో అన్ని దేశాలకు విస్తరించడంతో ఏప్రిల్ ఫూల్ డే బహుళ ప్రచారంలోకి వచ్చింది. మరో వివరణ ప్రకారం హిలారీ అనే పురాతన రోమ్ పండుగలో రుతువులు మారుతూ వాతావరణ మార్పులు అసంబద్ధంగా ఉండడంతో ఏప్రిల్ ఫూల్ అంటూ ఒకరినొకరు ఆట పట్టించుకోవడం జరిగేదని కూడా తెలుపబడింది. బైబిల్ ఆచారం ప్రకారం 'నోహ్' అనే పాత్ర తొలి ఏప్రిల్ ఫూల్ అయ్యాడని తెలుపుతున్నది. వ్యాపార సామ్రాజ్యాలు, క్రీడలు, రెస్టారెంట్లు లాంటి అనేక స్థలాల్లో కూడా 01 ఏప్రిల్ రోజున ఆల్ ఫూల్స్ డేను సరదాగా ప్రదర్శించడం జరుగుతూ వస్తున్నది. హానికరం కాని, మరొకరి మనసు నొప్పించని జోక్స్, అవమానకరం కాని అవాస్తవ సమాచారాలు, ఆట పట్టించే సందర్భాలతో కొనసాగుతున్న ఆల్ ఫూల్స్ డే ప్రపంచ మానవాళిని సంతోష సాగరంలో ముంచేయడంతో పాటు మానసిక సాంత్వన చేకూర్చడం జరుగుతున్నది. నేటి ఏప్రిల్ ఫూల్ డే సరదాగా గడపాలని, మన వల్ల మరొకరి మనసు నొచ్చుకోకూడదని అర్థం చేసుకుంటూ ఆనందంగా ఆల్ ఫూల్స్ డేను జరుపుకుందాం. దైనందిన వేగవంతమైన జీవన విధానం లోంచి కొంత సమయాన్ని కేటాయించి ఏప్రిల్ ఫూల్ అంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ ఈ రోజైనా ఉల్లాసంగా గడుపుదాం.



## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

పంచేంద్రియాల్లోకి నేత్రాలు ప్రధానమైనవి మనకు తెలుసు. చూపు మందగిస్తే బతుకు చీకటిమయం అవుతుంది. చూపు కలిగిన వారికి దృష్టి ప్రాధాన్యం పెద్దగా అర్థం కాదు. ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ల ప్రజలు దృష్టి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 10 మిలియన్లకు పైగా భారతీయులు కూడా ఉండడం విచారకరం. రాజస్థాన్, ఎంపీ రాష్ట్రాల్లో అంధత్వ సమస్య ఎక్కువగా ఉన్నది. అంధత్వ నివారణకు తగు జాగ్రత్తలు పాటించడంతో పాటు నేత్ర సంబంధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 01 - 07 ఏప్రిల్ వరకు దేశవ్యాప్తంగా "అంధత్వ నివారణ వారోత్సవాలు (ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ వీక్)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అంధత్వ నివారణ, అంధ పాఠశాలల నిర్వహణ, హక్కుల పరిరక్షణ, నేత్రదాన ఉద్యమాలు, అంధులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కల్పన లాంటి చర్యలు తీసుకోవడం నేటి ప్రభుత్వాల, పౌర సమాజ కనీస బాధ్యత అని తెలపడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. నేత్ర ఆరోగ్య ప్రాధాన్యతను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 08 అక్టోబర్ రోజున "ప్రపంచ దృష్టి దినం", మార్చి 07 నుంచి 13 వరకు "ప్రపంచ గ్లకోమా వారం", అక్టోబర్ నెలను "అంధత్వ అవగాహన మాసం"గా పాటించడం జరుగుతున్నది. అంధత్వం మూడు రకాలుగా కనిపిస్తుంది. వీటిలో ట్రకోమా, కాటరాక్ట్, విటమిన్-ఏ లోపం కారణాలతో అంధత్వ సమస్య ఉత్పన్నం అవుతున్నది. డబ్ల్యూహెచ్ఓ చేపట్టిన "రైట్ టు సైట్ (దృష్టి హక్కు)" నినాదంతో అంధత్వ నివారణ చర్యలు కొనసాగుతున్నాయి. విటమిన్-ఏ లోపం కారణంగా వచ్చే అంధత్వం నివారించదగినదని ప్రభుత్వాలు, ప్రజలు గుర్తించాలి. నేత్ర ఆరోగ్య పరిరక్షణ, నేత్ర రుగ్మతల చికిత్స, దృష్టి దోషం ఉన్న మేధావుల విజయగాథలు, నేత్ర ఈరోగ్య పరిరక్షణ పరిశోధనలు, స్వచ్ఛంద సంస్థల సహకారం లాంటి అంశాల్లో శ్రద్ధ వహించడం వల్ల సత్ఫలితాలు కనిపిస్తాయని తెలుసుకోవాలి. గ్లకోమా, కంటి శుక్లాలు, కండ్ల కలకలకు వైద్యం సకాలంలో అందితే అంధత్వం రాకుండా కాపాడుకోవచ్చు. కంప్యూటర్, ల్యాబ్‌టాప్, స్మార్ట్‌ఫోన్,

# ఘనంగా ఉగాది పండగ ఉత్సవం

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది పండగ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,ముందుగా భరతమాత,ఆర్ఎస్ఎస్ స్థాపకులు డా,,కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్, డా,, గురూజీ చిత్రపటాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి కాషాయ ధ్వజానికి ప్రణమం చేయడం జరిగింది,అనంతరం ముఖ్య వక్తగా విచ్చేసిన జిల్లా ప్రచారక్ ప్రముఖ్ బోయిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపకులు డా,,కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్ ఉగాది పండుగ రోజు జన్మించారని చిన్నపటినుండే దేశభక్తి పెంపొందించుకుని,మన దేశం కోసం,హిందు ధర్మం కోసం ఆలోచించేవాడని, ఆ ఆలోచనతోనే కొద్దిమందితో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను స్థాపించడం జరిగిందని,కొద్దిమందితో స్థాపించిన ఆర్ఎస్ఎస్ శాఖ ద్వారా ఈనాడు కొన్ని లక్షల మంది స్వయంసేవకులు తయ్యా రయ్యారని,ప్రతి గ్రామగ్రామాన శాఖలు నడిపి మన ధర్మాన్ని, మన సంస్కృతిని పాటించే విధంగా అందరికి అవగాహన కల్పించాలి అని, చిన్నాపెద్దా అని తేడా లేకుండా ప్రతి ఒకరు కూడా ఒక గంటసేపు శాఖలో పాల్గొంటే శరీర దృఢత్వంతో పాటు,మేధా శక్తి పెరుగుతుంది,ధర్మాన్ని గురించి పూర్తిగా తెలుస్తుందని, కావున వారివారి పనులు చేసుకుంటూ ఒక గంట సేపు సమయం కేటాయించాలని సూచిస్తూ, మన ధర్మాన్ని,మన సంస్కృతిని కాపాడటం కోసం ఎంతో మంది పెద్దలుతమ జీవితాన్ని అంకితం చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకుని, అందరూ కూడా తమ కులాలను గడపలోపలే వదిలి,మన హిందు ధర్మం కాపాడటం కొరకు పాటుపడాలని,హిందు ధర్మాన్ని కాపాడుతూ,మన కుటుంబం సంస్కృతి సంప్రదాయాలను పాటించేవిధంగా చూడాలని,అలాగే చెట్లను పెంచుతూ ప్రకృతిని కాపాడుతూ, ప్లాస్టిక్ ను వాడకుండా పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.



# అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండిడ్ :**గండీడ్ మండలంలోని రెడ్డిపల్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహవిష్కరణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా టి.రాఘవేందర్ఉపాధ్యక్షులుగా కవేల రాములు కావలి శ్రీనివాస్ప్రధాన కార్యదర్శిగా తునకల ఈశ్వర్ కోశాధికారిగా గౌండ్యాల్ ఆనంద్జాయింట్ సెక్రెటరీస్ గా పరమటి కృష్ణయ్య కర్రె బాల నర్సయ్యప్రచార కార్యదర్శి కవేల బాల నర్సయ్యగౌరవ అధ్యక్షులుగాకుందేటి వెంకటయ్య టీచర్

కో కన్వీనర్స్ గాడాక్టర్ నర్సింలు జూలపల్లి వివేకానంద్ కర్రె కృష్ణయ్య కండక్టర్ కుంటి కేశవులు టీచర్ కుంటి బుచ్చయ్య టీచర్సలహాదారులుగా కుందేటి కిష్టయ్య మాజీ ఎంపీటీసీ కవేల ఆనంతయ్య బొడ బాలయ్య మాజీ సర్పంచ్ జూలపల్లి వెంకటయ్యఈ కార్యక్రమంలో నూతన కమిటీ కార్యవర్గం మండల జిల్లా నాయకులు అయిన కప్లపూర్ ఆశన్న మాజీ ఎంపీటీసీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మాలే రమేష్ టీచర్,పగిడ్యాల్ బోరు కృష్ణయ్య ఉమ్మడి జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు, వెన్నచేడ్ కామి వెంకట్ రాములు ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు, గుముడాల చెన్నప్ప భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు,మష్టి సంఘం జిల్లా అధ్యక్షుడు పకిరయ్య, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు హస్నాబాద్ వెంకటయ్య, సల్కర్ పేట్ మాజీ ఉప సర్పంచ్ చిట్యాల బసప్ప, బాగాయపల్లి శంకర్ వెన్నచేడ్,కృష్ణంరాజు లింగాయపల్లి గోపికృష్ణ మంగం పేట్ శ్రీనివాస్ అశోక్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీవీరభద్రేశ్వర జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని ఏప్రిల్ 17వ తేదీ గురువారం నుండి 22వ తేదీ మంగళవారం వరకు నిర్వహించనున్న సందర్భంగా సోమవారం ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావ్(సతీష్),కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప అధ్యక్షతన, ధర్మకర్త మండలి సభ్యులు,గ్రామ పెద్దల సమక్షంలో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో ఆలయంలో చలువ పందిళ్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు, భోజనాల ఏర్పాటు, జాతర గురించి గ్రామగ్రామాన తెలియపరుచుట, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,తదితర అంశాలు వాటి నిర్వహణ పై ఈ సమావేశంలో చర్చించారు.

# ప్రజల రాశిఫలలను వివరించిన పండితులు



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వ్యాప్తంగా విశ్వావసు నామ సంవత్సరం(ఉగాది) సందర్భంగా ఆదివారం అందరూ వారివారి ఇళ్లలో షడ్రుచుల కలయికతో చేసిన పచ్చడిని సేవించి,రకరకాల పిండి వంటలు అరగించి,సాయంత్రం ఆలయాలలో పంచాంగ శ్రవణం వింటూ వారివారి రాశిఫలలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు, పండితులు ఒక్కొక్కరి రాశి, సంపాదన,ఖర్చు వంటి వాటిని వివరించారు, పలు ఆలయాలలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

# ప్రజల దాహార్తి తీర్చడానికి ఉపయోగపడతాయి

### గజ్వేల్ లో చలివెంద్రం ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా మార్చ్ 31:** ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమర నాగేందర్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ,ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు పబ్బా చంద్రశేఖర్ కటకం శ్రీనివాస్ కొడిప్యాక నారాయణ,జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, గోలి సంతోష్, ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా, అనంతరం శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శివాలయానికి రిచ్యువల్ బెల్ ని ( గుడి గంట) బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణంలో ఉన్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను సమీక్షించారు ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరూ కోరుకున్నది నెరవేరాలని ఆకాంక్షించారు, ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని ఎండాకాలం ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఆర్యవైశ్యులకు అండగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో అత్తెల్లి కిషన్, ఆదిమూలం నారాయణ, జె శేఖర్,ప్రసాద్, సామ శ్రీధర్,దొంతుల సత్యనారాయణ, సంపత్, కొమురవెల్లి ప్రవీణ్, నోముల మహేందర్, బాలేష్, సంతోష్ ,ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ నాయకులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పూలే - అంబేద్కర్ కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ మహబూబ్ నగర్ జిల్లా :** ఏప్రిల్ 27 న మహబూబ్ నగర్ పట్టణం లోని ఎం,బి,సి మైదానంలో నిర్వహించనున్న పూలే - అంబేద్కర్ 5వజాతర కర పత్రాలును మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లో పూలే - అంబేద్కర్ జాతర కర పత్రాలు ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూలే- అంబేద్కర్ జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే - అంబేద్కర్ 5వజాతర ను విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. జాతర కార్యక్రమానికి ప్రాముఖ్య సినీ రచయిత నిర్మాత హీరో సామాజిక ఉద్యమ నేత ఆర్ నారాయణ మూర్తి, ప్రొఫెసర్ కాసిం ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్య మరి ఎందరో ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.ఈకార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నర్సింహులు, వేంకట స్వామి, సామెల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరసనోళ్ళ బాలరాజు,గువ్వ లక్ష్మణ్, యాదగిరి నాయక్, జంగయ్య, మాసయ్య, ఆది విష్ణు, విద్యావతి, బాబమ్మ, కృష్ణమ్మ, గంగమ్మ, నర్సింహులు, మ్యాతరి మధు, ఎం జె వినోద్, ఎన్ ఆంజనేయులు, కేశవులు రాజు ,ఎర్రమన్ను బాలరాజు మాదిగ, ఆది శ్రీనివాసులు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పోరు గర్జన విజయవంతం చేయండి..!



### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని డిమాండ్ తో ఏప్రిల్ 2న దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు బీసీల పోరు గర్జన గోడ పత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో అమలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎంపీలు బండి సంజయ్, ఈటల రాజేందర్, లక్ష్మణ్ లపై గురుతర బాధ్యత ఉందన్నారు. కుల గణన, తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు బీసీల పక్షాన బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీలం శ్రీనివాస్, పోలుదాసరి సాయి కుమార్, దేవునూరి చంద్రమౌళి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాస రవి, గుర్రాల చంద్రమౌళి, జంగపెల్లి చిన్న శ్రీనివాస్, సుంచు శ్రీనివాస్, నర్సింగం, కొండపాక శంకర్, చిదురాల సదయ్య, అనిల్ గౌడ్, దీకొండ రమేష్, దాసరి రామస్వామి, దాసరి రామచంద్రం, కూనమల్ల రాజనర్సు, మట్ట రాజయ్య లు పాల్గొన్నారు.

# పవిత్ర ఉపాసదీక్షల దినం రంజాన్ పండుగ



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**మాజీ మంత్రి స్వగృహంలో ముస్లిం సోద రులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపవిత్ర రంజాన్ పండుగ సందర్భంగామాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ముస్లిం మతపెద్దలను సోదరులను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్, ఉగాది పండుగలు ఒకేరోజు రావడం శుభసూచకం అని ఇది మతసామరస్యానికి ప్రతీకంగా నిలుస్తుందని అన్నారుకె.సి.ఆర్ హయాములో ముస్లిం సోదరులకు ప్రత్యేక పథకాలు రంజాన్ తోఫా,షాది ముబారక్,మైనార్టీ సంక్షేమ పథకాలు చేసిన ఘనత కె.సి.ఆర్ ప్రభుత్వానిది అని అన్నారు.మైనార్టీ సంక్షేమ కోసం కృషి చేస్తానని మాజీ మంత్రి అన్నారు.మాజీ మంత్రి వెంట పాటు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పి.రమేష్ గౌడ్, బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్,కంచే రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి, నీలం స్వామి ఎండి జోహార్ హుస్సేన్ , ఇమ్రాన్ బిన్ అలీ, సునీల్ వాల్మీకి, భాషా, గులాం ఖాదర్ ఖాన్, ఏకే పాషా ,స్టార్ రహీం యుగంధర్ రెడ్డి, గాలిగల్ల క్రాంతి , బంగాలే రఘు, గాడుదుల మోహన్ , ఉల్లెం సంతోష్, తోట శ్రీను,ఖాదర్, సాదిక్, ఖలీల్ , యూసుఫ్ , జావిద్ ,సర్ నవాజ్ సూర్యవంశం గిరి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం యూనియన్ తో స్ట్రక్చర్ మీటింగ్

**అగ్నిధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 31 :**

సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ రోజు తేదీ:31 మార్చి నాడు, గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏఐటి యుసి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో.. జి.ఎం జి.దేవేందర్ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ...సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. ఈ సమావేశంలో మూడవ స్ట్రక్చర్ సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. అదేవిధంగా సోమగూడెం భరత్ కాలనీలో ని గ్రౌండ్లో ఓపెన్ జిమ్,స్టేజి యొక్క మరమ్మతులు, గ్రౌండ్ లెవెలింగ్, కొత్త వాకింగ్ ట్రాక్, మరుగుదొడ్ల నిర్మాణం గురించి చర్చించారు. బెల్లంపల్లి కాలనీలో బీటీ రోడ్లు,సరిపడా నీటి పంపిణీ గురించి, ఉదర సంబంధం వ్యాధుల నిర్ధారణ కొరకు రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ లో ఎండోస్కోపీ సౌకర్యాన్ని కల్పించాలని, అదేవిధంగా పీ.ఎం.ఈ లో తప్పనిసరి చేయాలని కోరారు.రిటైర్డ్ ఎంప్లాయిస్ యొక్క రివైజ్డ్ పెన్షన్ మరియు గ్రాట్యుటీ పెండింగ్ కేసుల గురించి చర్చించారు, సాధ్యమైనంత తొందరలో పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ... గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్,మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ ఈ % ఎమ్ వెంకటరమణ,డీజీఎంఐడి రాజన్న, డీజీఎం ఈ అండ్ ఎం,ఏరియా స్టోర్స్ సురేష్,సివిల్ ఎస్.ఈ రాము,ఏరియా వర్క్ షాప్ ఎస్ ఈ కృష్ణారెడ్డి, డివైపిఎం మైత్రేయ బందు, ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్



**అగ్ని ధార న్యూస్,మందమర్రి మండలం మార్చ్ 31 :** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద,వన్ మేడి హబ్ ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ మెడికల్ హెల్త్ క క్యాంపును ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ...వన్ మేడి హబ్ మొబైల్ వాహనంలో 20 రకాల పరీక్షలు అందుబాటులో ఉంటాయని..ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబర్చాలని, ఆహారపు అలావాట్లను ఆరోగ్యానికి అనుగుణంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం సాయంత్రం శవ్వాల్ నెల వంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని నూతన వస్త్రాలు ధరించి ఈద్గాకు వెళ్లి నమాజ్ నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు (ప్రత్యేక ప్రార్థన) చేశారు. అలాగే తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసి బంధుమిత్రులకు పంపిణీ చేశారు. ఈద్గాలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఉన్నారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, ఖాలీ ఖ్క్ , ఇంతియాజ్, మతిన్ ఖాన్, ఆల్ఫాన్ ఖాన్, వసీం ఖాన్, మేరాజ్ ఖాన్, ఆశ, 108 హబీబ్, ట్రాలీ తాజ్, జమీల్ తదితరులు పాల్గొన్నారు. పండుగ సందర్భంగా మాజీ ఎంపీపీ కోలేటి మారుతి సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, నల్లవెల్లి శంకర్, ఇనగంటి మురళీధర్ రావు, నీలం సరిత శ్రీనివాస్, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# ఉగాది పర్వదినాన ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** విశ్వవసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే పట్టాభిషేకం తన కుటుంబ సమేతంగా స్థానిక పవర్ హౌస్ కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకుల నడిపింపులో వైదికమయిన పద్ధతిలో పుష్పార్చనలు నిర్వహించి, నియోజకవర్గం ప్రజల శాంతి, సమృద్ధి, ఆరోగ్యం కోసం దేవుని ఆశీర్వాదాలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉగాది తెలుగు సాంస్కృతిక వారసత్వానికి, కొత్త సంవత్సరం ఆరంభానికి ప్రతీక. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ఆశీర్వాదం కోరుకుంటున్నాననీ తెలిపారు. రాబోయే సంవత్సరం అందరికీ శుభకరంగా ఉండాలి" అని అన్నారు. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. . ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి సత్కారం చేసారు. ఆయనతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రత్యేక పూజలు చేసిన పార్టీ శ్రేణులు...



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం బి- పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు. అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటం గా మారుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించిన సిఎండి



**అగ్నిధారన్యూస్,మందమర్రి మండలం మార్చి 31:** సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని తేదీ: 31 మార్చి సోమవార%శీ% నాడు,సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. సిఎంఓ శ్రీమతి పి.సుజాత అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంబొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఛైర్మన్ %ఱ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్, విశిష్ట అతిధులుగా డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు,డైరక్టర్(పి పి) పా కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ,గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి హాజరైనారు. ఈ సందర్భంగా డైరక్టర్ సింగరేణి ఛైర్మన్ %ఱ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ... సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా 3.46 కోట్ల వ్యయం తో అత్యాధునికముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను, ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని తెలిపారు.వైద్య రంగం లో నర్సుల పాత్ర చాలా గొప్ప అని పేషెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన దగ్గర నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు,ఎంతో అంకిత భావముతో సేవ చేస్తారని అలాంటి అలాంటి కోర్సును సింగరేణి నర్సింగ్ కళాశాల నందు విజయవంతముగా 1960 సంవత్సరము నుండి నిర్వహింకూకుంటున్నామని,మన నర్సింగ్ కళాశాల లో విధ్య పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులు మొత్తం 825 మందిలో 500 మంది సింగరేణి సంస్థలో,200 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రులలో,153 మంది విదేశాలలో,ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగం పొందారని, 54 మంది ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని,21 మంది పరీక్షలు వ్రాసి ఫలితాల గురించి ఎదురుచూస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం ఉన్న జిఎన్ఎం నర్సింగ్ కోర్సు తో పాటు బిఎస్సి నర్సింగ్ కోర్సు ను కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని, సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతర ఏరియాల పిల్లలకు కూడా నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించటమే మన లక్ష్యం అని తెలిపారు.సింగరేణి సంస్థ కార్మికుల,ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని కార్మికులకు మెరుగైన వైద్యం అందించే ందుకు మన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునిక ీరించుకున్నామని,అదే విధముగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులవలే సింగరేణి సంస్థలో పనిచేసే డాక్టర్లు, నర్సులు,ఉద్యోగులు మరింత ధృడనిశ్చయం తో పని చేయాలని తద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా మనదగ్గరనే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అండిచగలమని తెలిపారు.త్వరలో మెయిన్ హాస్పిటల్ నందు సిటి,ఎం.ఆర్.ఐ స్కాన్ ను ప్రారంభించుకోబోతున్నామని,మన ఆసుపత్రులలోనే కీళ్ల మార్పిడి ఆపరేషన్లను కూడా విజయవంతముగా నిర్వహించుకున్నామని తెలిపారు. సింగరేణి లో మెయిన్ హాస్పిటల్ ఒక కీర్తి కిరీటం అని,ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు సేవలను మెరుగు పర్చడానికి సింగరేణి సంస్థ ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు,డైరక్టర్( పా శ్రీ కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ ,గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి డైరక్టర్ (పి%ఱ%పి) %ఱ% పా కే.వెంకటేశ్వర్లు, సిఎంఓ శ్రీమతి పి.సుజాత, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్%ఱ%పిఎం శ్రీమతి కవితా నాయుడు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర రావు,జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ,ఏసిఎంఓ శ్రీమతి ఎం.ఉష, ఏజిఎం(ఈ%ఱ%ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, డివై.సిఎంఓ శ్రీమతి జి.సునీల, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్,డాక్టర్ మాలతి,నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి,నర్సింగ్ కాలేజీ సిబ్బంది రేణుక, ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు,నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన జి యం ఆఫీస్ టర్నింగ్ రోడ్డు.

**గంగానగర్ నుండి రామగుండం బి పవర్ హౌస్ గడ్డ వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి.**

**ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్న హెచ్ కె ఆర్ అధికారులకు గాని స్థానిక ప్రజాప్రతినిధులకు గానీ సోయి లేదు..**

**సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న భారీ వాహనాలు పడిపోతూప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్న హెచ్ కె ఆర్ కంపెనీ అధికారులకు గాని స్థానిక ప్రజాప్రతినిధులకు గానీ చీమకుట్టినట్లైనా లేకపోవడం గర్హనీయమని సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ ఆరోపించారు. ఆదివారం రాత్రి టర్నింగ్ వద్ద బూడిద ట్యాంకర్ పడిపోయి రాకపోకలకు అంతరాయం కలిగిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. స్థానిక గంగానగర్ నుండి రామగుండం బి పవర్ హౌస్ గడ్డ వరకు అవసరం ఉన్నచోట ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఐ గత అనేక సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్య ప్రజా ప్రతినిధులతో పాటు మున్సిపల్ అధికారులు, హెచ్ కె ఆర్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు సోమవారం జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ప్రమాదానికి గురైన బూడిద ట్యాంకర్ ను అలాగే రోడ్డును సిపిఐ నాయకులు సందర్శించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్ జిల్లా పూర్వ కార్యదర్శి కామ్రేడ్ గౌతమ్ గోవర్ధన్ తో కలిసి కనకరాజ్ మాట్లాడుతూ బసంత్ నగర్ వద్ద టోల్ గేట్ ఏర్పాటుచేసి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్న అధికారులు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా గంగానగర్ నుండి రామగుండం వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలా నిర్మాణాన్ని చేపట్టాలని లేనియెడల టోల్ గేట్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టోల్ గేట్ వసూళ్లను నిలిపి వేసే వరకు పోరాడుదాం అని ఆయన హెచ్చరించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లపల్లి మల్లయ్య జిల్లా కార్యవర్గ సభ్యురాలు మడికొండ ఓదమ్మ నగర కార్యవర్గ సభ్యులు టి రమేష్ కుమార్ పాల్గొన్నారు

# సింగరేణి అధికారికి పదవీ విరమణ వీడ్కోలు



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణిలో పదవి విరమణ పొందుతున్న అధికారికి తోటి అధికారులు,కార్మికులు వీడ్కోలు పలికారు.ఆర్జీవన్ జియం కార్యాలయం పర్సనల్ డిపార్ట్ లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న సీనియర్ పిఒ బంగారు సారంగపాణి కి సోమవారం జిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి జియ డి.లలిత్ కుమార్ హాజరై పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు.జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సారంగపాణి క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు.ఆయన శేష జీవితం సుఖ శాంతులు,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్,ఏరియా ఇంజనీర్ డి.వి.రావు,సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి,ఎఐటియుసి ప్రతినిది రాజు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒ హనుమంత రావు,శ్రవణ్,ఇతర అధికారులు కుమార స్వామి,ధన లక్ష్మి బాయి,సాయి ప్రసాద్,వీరా రెడ్డి పాల్గొన్నారు.

# గ్రూప్-1 ర్యాంకర్ కు సన్మానం



**అగ్నిధారన్యూస్( కల్వకుర్తి) :** తెలంగాణ గ్రూప్ - 1 ఫలితాల్లో కల్వకుర్తికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మొహరిర్ వెంకటరమణ - రాజ్యలత కూతురు డాక్టర్.మొహరీర్ సాహితి రాష్ట్రంలో 45 వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి కుల సంఘం ముదిరాజ్ సేవకుల తరపున వారి ఇంటికి వెళ్లి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవకుల సంఘం గౌరవాధ్యక్షులు కరెంటు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,కోట్ల రామకృష్ణ, ఉదయ భాస్కర్, మొహరీర్ రాజేంద్ర కుమార్, కొప్పుల శ్రీను, కొత్తూరు రమేష్, శ్రీపురం శివప్రసాద్, మోహరిర్ జనార్ధన్,రాజేందర్, దారమోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబంలో పండగ చూడడానికే సన్నబియ్యం పంపిణీ






**ఎన్నికలకు ముందు మాటిచ్చాం అమలు చేస్తున్నాం**

**సన్న బియ్యం పంపిణీ చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం కార్పొరేషన్ పరిధి 43వ డివిజన్ లో ప్రభుత్వం అమలు చేసిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పథకాన్ని ఏర్పాటు చేసి మూడు కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇదే క్రమంలో రామగుండం కార్పొరేషన్ లో గతంలో ఉన్న 89 వేల కింటాళ్ల సన్న బియ్యం పంపిణీతో పాటు మరో పదివేల కొత్త రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడంతో పాటు కొత్త రేషన్ కార్డులను ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మార్వో కుమార స్వామి తో పాటు అధికారులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# హిందూ వాహిని రామగుండం శాఖ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఉగాది పండగ పురస్కరించుకొని ఆదివారం నాడు హిందూ వాహిని రామగుండం శాఖ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందు వాహిని జిల్లా అధ్యక్షులు రాగం శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక హరి, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, హిందు వాహిని న్యాయవాది విభాగం జిల్లా అధ్యక్షులు కోసునూరి సతీష్, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్ మహారాజ్, బిజెపి రామగుండం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ కుమార్, హిందూ వాహిని నాయకులు భూష్పాక సదానందం, హాజరయ్యారు. ఈ సందర్భంగా హిందు వాహిని జిల్లా అధ్యక్షులు రాకేం శ్రీధర్ మాట్లాడుతూ ఉగాది పండుగను హిందువులు విశేషంగా జరుపుకుంటారు. ఉగాది పచ్చడిలో షడ్రుచులు జీవితంలోని హెచ్చుతగ్గులను సూచిస్తాయి. ఉగాది పండుగ ఎంతో ప్రత్యేకమైనది. పంచాంగం ప్రకారం ఇది చైత్రమాసం మొదటి రోజు జరుపుతారు అని అన్నారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేశొరాం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న హిందువులంతా ఈ పండుగను విశేషంగా జరుపుకుంటాం ఉగాది పండుగ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి. ఉగాది పండుగ రోజున షడ్రుచులతో తయారుచేసిన పచ్చడిని తినడం ఆనవాయితీగా వస్తుంది. తీపి, పులుపు, కారం, వగరు, ఉప్పు, చేదు కలిసిన షడ్రుచుల సమ్మేళనం సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సమానంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఈ పచ్చడి అందజేస్తుంది. ఈ పచ్చడి తయారీలో వాడే ఒక్కో పదార్థం మనిషి జీవితంలో ఒక్కో అనుభవానికి ప్రతీక అని శాస్త్రం చెబుతుందని అన్నారు. బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి పె మాట్లాడుతూ

ఉగాది పచ్చడలో వినియోగించే తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు ఈ ఆరు షడ్రుచులు జీవితంలో హెచ్చుతగ్గులను సూచిస్తాయి. ఉగాది పచ్చడలో కచ్చితంగా చేదు కోసం వేప పువ్వును వాడుతారు. ఇది జీవితంలో ఎదురయ్యే బాధలు, కష్టాలకు గుర్తు. మనిషి జీవితంలో కష్టాలు అత్యంత సహజం.తీపి లాంటి సంతోషకరమైన సందర్భంతోపాటు చేదు లాంటి బాధలు ఉంటాయని దీని అర్థం. పచ్చడిలో తీపి కోసం బెల్లాన్ని వినియోగిస్తారు. ఇది నోటికి తీపిని అందించడమే కాదు జీవితంలో ఎదురయ్యే తీపి గురించి కూడా చెబుతుందని. కారం. పచ్చడిలో కారాన్ని కూడా వేస్తారు. జీవితంలో మనం కోపగించుకోవడం సహజం. ఇలాంటి పరిస్థితుల్లో సమయమనం కోల్పోకూడదని దీని అర్థం. పులుపు. పచ్చడిలో పులుపు కోసం చింతపండును వేస్తారు. ఈ పులుపు రుచి కాసేపటి తర్వాత విసుగును కలిగిస్తుంది. జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు విసుగు చెందుతుంటారు. అలాంటప్పుడు ఓర్పుతో భరిస్తూ ముందుకు సాగాలి అని అన్నారు, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్ మహారాజ్ మాట్లాడుతూజీవితంలోని కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా ముందుకు సాగిపోవాలనే అంతరార్థం ఉప్పులో ఉంటుంది. వగరు. వగరు కోసం పచ్చడిలో మామిడి ముక్కలను వేస్తారు. జీవితంలో చాలా సార్లు సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఏలాంటి కఠిన సవాలనైనా ఎదిరించి గెలుపు బాటలో సాగిపోవాలని ఇది సూచిస్తుంది. ఈ షడ్రుచులతో కూడినటువంటి ఉగాది పచ్చడిని స్వీకరించడం ద్వారా శరీరం దేహశుద్ధి అవుతుంది. శరీరానికి ఎంతో మేలు కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో హిందు వాహిని రాష్ట్ర నాయకులు కాంతాల సంతోష్ రెడ్డి, భూసిపాక సంతోష్ మహారాజ్, అడ్వకేట్ సతీష్, మహాత్మా ఆనంద్, దారంగుల కుమార్, ఎస్సిఆర్పిఎస్,రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కుక్క గంగ ప్రసాద్, నిమ్మ రాజుల రవి, భూషిపక అభిలాష్, ఆరుముల్ల శ్యామ్, హిందు వాహిని జిల్లా ఉపాధ్యక్షులు చందనగిరి శివ, భూసిపాక గంగారం, కుడుముల సంజీవ్, సంతోష్, శ్రీకాంత్, తుల్ల సత్యం, పెద్దంపేట మాజీ సర్పంచ్ ఆముల శ్రీనివాస్, శ్రీధర్, సాగర్ గొలివాడ శ్రీకాంత్, పులి శ్రీనివాస్, ఇదినూరు చిరంజీవి, జాగటి సన్నీ, సంతోష్, కిరణ్, ప్రసాద్, మహేష్, ప్రణీత్, చింటూ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు......

# పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** మాడుగుల మండలంపాత బ్రాహ్మణపల్లి గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ బాబా రంజాన్ పర్వదినం సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వారి ఆతిథ్యాన్ని స్వీకరించివారికి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ,నియోజకవర్గ ముస్లిం సోదరసోదరీ మణులందరికి కూడా పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ బాబా తో పాటు స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు మరియుఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చిన మహిళ పై ఎనిమిది మంది అత్యాచారానికి పాల్పడి నటువంటి గ్యాంగ్ రేపిస్టులను ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా అరెస్టు చేసి చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని సిపిఎం పార్టీ కల్వకుర్తి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరారు. శనివారం భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన వివాహిత మహిళ పవిత్ర స్థలమైన ఊరుకొండ పేటకు దైవ దర్శనానికి వస్తే 8 మంది పోకిరీలు ఆమెపై అత్యా చారనికి పాల్పడినట్లు టీవీలలో స్కోరింగ్ సోషల్ మీడియాలో వార్తల ఆధారంగా ఆరు మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసిందని, మిగతా ఇద్దరిని కూడా అరెస్టు చేయాలి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు డీఎస్పీ గారిని కలిసి వినపత్రం ఇవ్వటానికి స్టేషన్కు వెళ్ళగా డిఎస్పి అందుబాటులో లేనందువల్ల పత్రిక ప్రకటన ద్వారా బాధితురాలికి న్యాయం చేయాలని సిపిఎం పార్టీ ద్వారా కోరడం జరిగినది. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా నాయకులు పరశు రాములు,చిలుకబాల్రెడ్డి, సిపిఎం నాయకులు జగన్, విజయ్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మార్చాల గ్రామ ముస్లిం పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# సభా స్థలిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలానికి మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు రానున్న సందర్భంలో సోమవారం సరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్ట తండాలో సభా స్థలాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు రాకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం నుండి ప్రతి కార్యకర్త ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి మాజీ సర్పంచులు నరసింహ గౌడ్ యాదయ్య రవీందర్ రెడ్డి హరిచంద్ నాయక్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఎంపిటిసిలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు రామకృష్ణ జంగయ్య శ్రీను అంజి సోమ్లా బాబూజీ రాజేష్ వినోద్ గోపాల్ వెంకటయ్య రాజు పర్వతాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఘోరం

## దైవదర్శనం కోసం వచ్చిన ఓ వివాహిత మహిళపై యువకుల గ్యాంగ్ రేప్

## అఘాత్యాలకి పాల్పడ్డ వారిలో ఆలయ ఉద్యోగి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఊరుకొడ మండల కేంద్రంలోని ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి ఆవరణలో ఘోరం జరిగింది. దర్శనం కోసం వచ్చిన ఓ వివాహిత మహిళపై ఆలయ ఉద్యోగితోపాటు మరో ఐదుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అడ్డుకున్న కుటుంబ సభ్యులను చేతులు కాళ్లు కట్టేసి దాడి చేసి పరారయ్యారు. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకోగా సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి మహబూబ్ నగర్ పాలమూరు జిల్లా భూత్పూర్ మండలం పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత(30) మహిళ శనివారం రాత్రి అంజన్న దర్శనం కోసం ఊరుకొండ పేట ఆంజనేయస్వామి ఆలయానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చింది. దర్శనం అనంతరం నిద్రకు ఉపక్రమించారు. అనంతరం బహిర్భూమికి వెళ్లినట్లు మాటు వేసి గుర్తించిన యువకులు పక్కనే ఉన్న గుట్ట పైకి ఈడ్చుకెళ్ళి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానించి వెతుకుతుండడంతో వారిని గ్రహించిన యువకులు చేతులు కాళ్లను తాళ్లతో కట్టేసి పరారయ్యారు. అఘాయిత్యానికి పాల్పడ్డ వారిలో ఆలయ ఉద్యోగితో పాటు బంగారు ఆంజనేయులు, మట్ట ఆంజనేయులు, బాబా, కౌకుంట్ల అరిష్, మహేష్, వాగుల్దార్ మణికంఠలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బాధితురాలికి వైద్య పరీక్షల నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

# వెల్జాల్ లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు

## ఈద్గాకు తరలివచ్చిన ముస్లిం సోదరులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ లో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు తరలివచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో, మజీద్ కమిటీ అధ్యక్షులు ఎం.ఏ.సయిద్, మస్జీద్ ఇమామ్ ఇంతియాజ్ మౌలానా, కరీం షా ఖాద్రి,మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ముజి బుర్ రహ్మాన్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామ పెద్దలు ఎండి సమద్, బాబర్, రజాఖ ఆలీ, ఎం.డి ఖయ్యూం, సదక్ ఆలీ, నయుం, యూసుఫ్, హయ్యూం, ఆరిఫ్, గులాం హుస్సేన్, రషీద్, ఖయ్యాం, అహ్మద్, రఫిక్, ఇమ్రాన్, ఆలిం బాబా, జాఫర్, మోహిన్, సలీం, ఖలీమ్,రహీం, సందాని, గౌస్, మైను, రిజ్వాన్, జాఫర్ అలీ, జావిద్,తాలిబ్,సమీ,బారి, ముజీబ్ , ఆఫ్తాబ్, సోహెల్, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు





## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్, వెల్దండ, కల్వకుర్తి పట్టణ ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రార్థన చేస్తున్న సమయంలో అక్కడికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, సామరస్యానికి, సుహృద్భావానికి, సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని ఆయన తెలిపారు. అల్లాహ్ దీవెనలతో క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయితే రంజాన్ మాసం విశిష్టత అని తెలిపారు. ఈ మాసంలో పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిందని, ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎంతో శ్రద్ధగా ఉపవాస దీక్షలు చేస్తారని పేర్కొన్నారు. ఈ ఉపవాస దీక్షలకు ముగింపు వేడుక రంజాన్ అని తెలిపారు. మనిషిలోని చెడును, అధర్మాన్ని, ద్వేషాన్ని పోగొట్టే గొప్ప పండగ రంజాన్ అని జగన్ స్పష్టం చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ముస్లిం సోదరులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, ఆనంద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం,మాజీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు,విజిత రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మనోహర్ రెడ్డి,ఎస్సీ సెల్ నాయకుడు మల్లేపల్లి జగన్,పట్టణ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు పర్శా పకులా శేఖర్,యువజన కాంగ్రెస్ జిల్ల నాయకుడు చంద్ర కాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** స్థానిక మాతంగి కాలనీలో నివాసముంటున్న ముద్దల్లు నవీన్ అనే సింగరేణి కార్మికుడి కుమారుడు దేవాన్ష్ కిగత 10రోజుల కిందట ఫిట్స్ రావడంతో హైదారాబాద్లోని రెయిన్ బో హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది..దురదుష్టవశాత్తు ఆబాబు నిన్న రాత్రి బ్రెయిన్ డెడ్ తో మరణించాడు...వైద్య ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబం అప్పటికే అప్పులు చేసి మరి దాదాపుగా 18లక్షల రూపాయల వరకు కట్టగా, ఇంకా 5లక్షల రూపాయలు కడితేనే బాబు డెడ్ బాడీని తల్లిదండ్రులకు అప్పజెప్పుతామని హాస్పిటల్ యాజమాన్యం తెలుపగా, దిక్కుతోచలేని పరిస్థితుల్లో ఉన్న నవీన్ పరిస్థితిని, అతని స్నేహితులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని కలిసి, పూర్తి విషయం తెలియజేయగా,వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పందించి, హాస్పిటల్ యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి, ఆ 5లక్షల రూపాయలను మాఫీ చేయించి, బాబు డెడ్ బాడీని వారి తల్లిదండ్రులకు ఇవ్వాలని కోరగా, హాస్పిటల్ యాజమాన్యం వారి విన్నపాన్ని పరిగణలోకి తీసుకొని, అయిదు లక్షల రూపాయలను మాఫీ చేసి, ఆ బాబు డెడ్ బాడీని వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగింది..ఈ విషయంలో వెనువెంటనే స్పందించి, సహాయం అందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని నవీన్ స్నేహితులు..ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# నిందితులు ఎవరైనా వదిలేది లేదు యువతికి న్యాయం అండగా ఉంటాం

## ఊర్కొండ సామూహిక అత్యాచార ఘటనపై అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఊర్కొండ మండలంలోని పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో జరిగిన సామూహిక అత్యాచార సంఘటనలో నిందితులు ఎవరైనా వదిలేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరాననివెల్లడించారు. ఊర్కొండలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఆరుగురు యువకులు ఒక వివాహిత యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సోమవారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తో ఫోన్లో మాట్లాడిన అనిరుద్ రెడ్డి పవిత్ర ప్రదేశంలో ఈ దురాగతానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అత్యాచారానికి పాల్పడిన వారు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారని తన దృష్టికి వచ్చిందని అయితే ఈ సంఘటనకు పాల్పడింది ఎవరైనాప్పటికీ తాను రాజకీయాలు చేయదలుచుకోలేదని బాధిత యువతికి న్యాయం చేయాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. ఈ సంఘటనలో బాధిత యువతికి అండగా ఉంటానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సంఘటన నేపథ్యంలోని ఊర్కొండ పోలీసులతో కూడా మాట్లాడి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి రాత్రి పూట బస చేసే భక్తులకు రక్షణ కల్పించాలని కోరారు. గ్రామంలోనీ యువతులు కూడా జరిగిన సంఘటన పట్ల భయాందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి ఆదేశించారు.

# రామగుండంను సుందర నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలి

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండంను సుందర నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని శాసన సభ్యులు ఎం ఎస్, రాజ్ ఠాకూర్ సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ , మున్సిపల్ అధికారులను కోరారు. నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీతో కలిసి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సమీక్షించారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత రాకుండా తాను చూసుకుంటటానని అధికారులు పనుల్లో వేగం పెంచాలని అన్నారు. వేసవి కాలంలో కాలనీలలో నీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. రామగుండం నగరంలో పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , రోడ్ల నిర్మించడానికి డి పి ఆర్ తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రామగుండం పట్టణంలో రూ 200 కోట్ల అంచనా వ్యయంతో 27 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. ఫ్లై ఓవర్ , డబల్ రోడ్డు తో ఆ ప్రాంతం త్వరలో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు కూడా త్వరలో పూర్తి కానున్న%శీ %దున ఇరువైపులా లాండ్ స్కేపి%శీ%గ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని అన్నారు. 2 ఎ మోరీ , 5 ఇంక్ లైన్ మోరీ లను కలుపుతూ రోడ్డు నిర్మించాలని అన్నారు . ఈ రెండు వంతెనల వద్ద వర్షా కాలంలో నీళ్ళు నిలవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన అన్ని చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. శ్రీ రామ నవమి పురస్కరించుకొని కోదండ రామాలయం లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి , 15 వ ఆర్థిక సంఘం నిధులు , అమృత్ తదితర పథకాలతో ప్రతిపాదించిన పనుల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , సింగరేణి ఆర్ జి వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , ఆర్ ఎఫ్ సి ఎల్ డి జి ఎం రమేష్ ఠాకూర్ , సీనియర్ మేనేజర్ వెంకట రెడ్డి , సింగరేణి ఎస్ ఇ ( సివిల్) వర ప్రసాద్ , సీనియర్ ఇ ఓ లలిత , సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి , ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సూర్య నారాయణ , నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , వివిధ విభాగాల అధికారులు తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం చందపల్లి వద్ద గల ఈద్గాలో ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు...

# ఉగాది పురస్కారాలు విజయవంతం



### సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

### మేకల మల్లేష్ యాదవ్ మారం తిరుపతి యాదవ్.

**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** సోమవారం అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పత్రిక నిర్వహించారు. ఉగాది పురస్కారాలు - 2025 ను ఎంతో గొప్పగా, ప్రతిష్టాత్మకంగా అవార్డుల ప్రదానం జరడమే కాకుండా వైభవంగా నిర్వహించిన ఈకార్యక్రమం విజయవంతం చేసిన పెద్దపల్లి యాదవ కులభాంధవులందరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నామని ..అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, ప్రధానకార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీలారపు పర్వతాలు యాదవ్, సాంస్కృతిక మహాసభ కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, ప్రధానకార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ లు అన్నారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అఖిల భారత యాదవ మహాసభ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, ప్రధాన కార్యదర్సులు జె కె శేఖర్ యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబెర్స్ సందనవేణి మహేందర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు చేస్తున్నామన్నారు, కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన చిలారపు పర్వతాలు యాదవ్, గంట రాములు యాదవ్, అన్నదాత దారవేణి పోచం యాదవ్, నర్ల రమేష్ యాదవ్ గార్లకు ధన్యవాదాలు తెలిపుతున్నామని, కూలబంధువులను ఆహ్వానించడంతో పూర్తి సహకారం అందించడంలో అనుబంధ సంఘాలైన గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం, యోప, మహిళ సంఘం, గ్రాడ్యుయేట్ అసోసియేషన్, యువజన విభాగం, విద్యార్థి విభాగం అన్ని మండలాల అధ్యక్షులందరికి పేరు పేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు పత్రిక ముఖంగా తెలియజేస్తున్నామనీ అన్నారు.

## వక్ఫ్ బోర్డ్ బిల్లు వ్యతిరేకంగా గిద్దలూరు ముస్లిం యూత్ ఆందోళన

**నల్గొండ బజార్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తూ గిద్దలూరు నల్గొండ బజార్ పరిసరాల్లో ముస్లిం యూత్ సభ్యులు ఆందోళనకు దిగారు. మదీనా మస్జిద్ వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో వక్ఫ్ సంపత్తులను రక్షించాలి, ముస్లిం హక్కులను కాపాడాలి అనే నినాదాలు పలికాయి.బిల్లుకు వ్యతిరేకంగా ఘాటు స్పందన ఈ సందర్భంగా ముస్లిం యువత నాయకులు మాట్లాడుతూ, “ఈ బిల్లు వక్ఫ్ బోర్డ్ స్వతంత్రతను కుదించే విధంగా ఉంది. ముస్లింలకు చెందిన ఆస్తుల పరిరక్షణకు భంగం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది” అని విమర్శించారు.

## ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు తరలివెల్లిన బీసీ శ్రేణులు

### ప్రత్యేక రైలుజెండా ఊపి ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ :** ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు సోమవారం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలు ద్వారా వేలాదిగా బీసీ శ్రేణులు తరలివెల్లారు. హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరిన ప్రత్యేక రైలుజెండా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనన చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశంలోని ఆమోదించాలని, తమిళనాడు తరహాలో 9వ షెడ్యూలో బీసీ రిజర్వేషన్లు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతో పాటు, అఖిలపక్ష రాజకీయ నేతలను కూడా ఆహ్వానించా మన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రంలో పోరాడి మొదటి మెట్టు సాధించాం ఇక బీసీ ఉద్యమాన్ని ఢిల్లీకి విస్తరిస్తున్నాం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్రం బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేయాలి లేదంటే రెండో నెల జరిగే మహా ధర్నాతో బీసీల బలం ఏందో చూపిస్తాంబిజెపి పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదిస్తే రెండున విజయోత్సవ సభ నిర్వహిస్తామనీ తెలిపారు. లేదంటే దేశవ్యాప్త మరో మండల్ ఉద్యమానికి శ్రీకారం చుడతాం50% రిజర్వేషన్ల సీలింగుకు కాలం చెల్లింది అగ్ర వర్ణ రిజర్వేషన్ల కు ఒక న్యాయం బీసీ రిజర్వేషన్లకు ఇంకొక న్యాయమా ? బిజెపి రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఢిల్లీ బిజెపి ద్వంద విధానాలు అవలంబిస్తుంది బీసీ బిల్లు పై ఢిల్లీ పెద్దలను ఒప్పించి ఆమోదించే బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లే బాధ్యత తీసుకోవాలి ఎన్నికల సమయంలో బిజెపి బీసీ సీఎం అంటూ ఇప్పుడు మాత్రం బీసీలకు సర్పంచ్ సీట్లు కూడా దక్కకుండా చేస్తుంది బీసీల ఢిల్లీ పోరుతో దేశంలో పెద్ద చర్చ జరిగేలా ఢిల్లీ గద్దె మీద కూర్చున్న పెద్దలు దిగివచ్చేలా బీసీ మహా ధర్నాను చేపడతామన్నారు.బీసీ ఉద్యమ చరిత్రలో మొదటిసారి ప్రత్యేక రైలు బండి ద్వారా వేలాదిమంది బిసి శ్రేణులు దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి చరిత్ర సృష్టించబోతున్నామన్నారు

# యాదవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** ప్రతి ఏడాది లాగే పెద్దపల్లి జిల్లా యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు 2025 ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఆర్కే గార్డెన్ లో జరిగిన ఉగాది పురస్కారాలకు ముఖ్య అతిధులుగా అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్ యాదవ్, జనరల్ సెక్రెటరీలు శ్రీహరి , జె కే యాదవ్, పాల్గొని పురస్కారాలు అందచేశారు. సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న నిష్ణాతులను గౌరవించుకునే విధంగా ప్రతి ఏటా ఉగాది పురస్కారాలు అందచేస్తున్నామని ఇందులో భాగంగా ఈసారి దృశ్య ప్రసార మాధ్యమం విభాగంలో విశిష్ట సేవలు అందిస్తున్న కాల్వ రమేష్ యాదవ్ ను ఉగాది పురస్కారం 2025 ప్రదానం సత్కరించడం జరిగిందనీ యాదవ చారిటబుల్ ట్రస్ట్ అద్యక్షుడు మారం తిరుపతి తెలిపారు. పురస్కారాల్లో బాగంగా మొదలు శ్రీకృష్ణ పూజ, పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి బక్ష్యాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున యాదవ కుల బాందవులు, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, చిలారపు పర్వతాలు యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రాజేష్, పలువురికి జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతి కృత్ఞతలు తెలిపారు.

# రైస్ మిల్లులో గంజాయిమొక్కలు

### ముగ్గురిపై కేసు నమోదు

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో సిరి ఇండస్ట్రీస్ మిల్లులో ఐదు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. సోమవారం పక్క సమాచారం మేరకు రైస్ మిల్లులో ఐదు మొక్కలను పెంచడంతో మొక్కలను స్వాధీన పరచుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన, మేకల పవన్ కళ్యాణ్ బీహార్ కు చెందిన లాల్ అరోబిహార్, తో పాటు కాట్నపల్లి గ్రామానికి చెందిన రైస్ మిల్ యాజమాని మట్ట శ్రీనివాసరెడ్డి పై కేసు నమోదు చేసి గంజాయి మొక్కలను తీసుకున్నట్లు సుల్తానాబాద్ ఎస్సై తెలిపారు.

# హిందూ ముస్లింలు సోదరా భావంతో కలిసి మెలగాలి



ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోనిమహ్మద్ సిరాజుద్దీన్, స్వాతంత్ర టీవీ రిపోర్టర్ హాజీ, పట్టణ యువజన కాంగ్రెస్ నాయకుడు జావేద్, రంజాన్ పర్వదినం సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వారి ఆతిథ్యాన్ని స్వీకరించివారికి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ,హిందూ

ముస్లిం మణులందరు సోదరా భావంతో కలిసిమెలిసి ఉండాలని పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి,రమేష్ నాయక్,శ్రీను, రమేష్, కళ్యాణ్ పాటు మైనార్టీ సోదరులు ఐక్యత తదితరులు పాల్గొన్నారు.

## వివిధ రంగాల యాదవులకు ఉగాది అవార్డులు

**పెద్దపల్లి :** విశ్వవాసు ఉగాది సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ రంగాల విశిష్ఠ సేవలు అందిస్తున్న యాదవులకు ఉగాది అవార్డులను అందించి ఘనంగా సన్మానించారు. ప్రతిష్టాత్మకంగా అవార్డుల ప్రదానం జరపడమే కాకుండా వైభవంగా కార్యక్రమం విజయవంతం చేసిన పెద్దపల్లి యాదవ కుల భాంధవులంద రికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా మని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీలారపు పర్వతాలు యాదవ్, సాంస్కృతిక మహాసభ కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ తెలిపారు. సోమవా రం పెద్దపల్లిలో యాదవ చారిటబుల్ ట్రస్టు కార్యాల యంలో మాట్లాడుతూ హైదరాబాద్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, ప్రధాన కార్యదర్సులు జెకె శేఖర్ యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబెర్స్ సందనవేణి మహేందర్ యాదవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన చిలారపు పర్వతాలు యాదవ్, గంట రాములు యాదవ్, దారవేణి పోచం యాదవ్, నర్ల రమేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితో అవార్డుల ప్రదానం, ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం, భాక్షాలు, ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని యాదవులు ఐక్యత చాటి విజయవంతం చేశారని కొనియాడారు. గొఱ్ఱెల కాపరుల

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com